క్లుప్తంగా

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బాడంగి: మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ అక్కారావు ఓ ప్రకటనలో సోమవారం ప్రకటించారు. దరఖాస్తుల స్వీకరణకు 12వ తేదీ గడువు కాగా, 13న దరఖాస్తుల పరిశీలన, 15వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. తెంటువలస–2, రేజేరు, భీమవరం, పిన్నవలస గ్రామాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

‘ఉపాధి’ పనుల పరిశీలన



తాటిపాడులో వేతనదారులకు సూచనలిస్తున్న ఏపీఓ హరనాథ్

రేగిడి: మండలంలోని తాటిపాడు, లచ్చన్నవలస, వావిలవలస గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ ఎస్.హరనాథరావు సోమవారం పరిశీలించారు. అనంతరం వేతనదారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశిత కొలతల్లో నాణ్యతా ప్రమాణాల మేర పనులు చేయాలని, రెండు పూటలా చల్లగా ఉన్న సమయంలో మాత్రమే పని చేసుకోవాలని తెలిపారు. కొలతల ప్రకారం పనులు చేస్తే రూ.257 వేతనం వస్తుందన్నారు.

గర్భిణులకు అన్నదానం



గర్భిణులకు ఆహారం అందిస్తున్న సత్యసాయి భక్తులు

రేగిడి: వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణులకు సత్యసాయి భక్తులు సోమవారం అన్నదానం చేశారు. నారాయణ సేవలో భాగంగా పౌష్టికాహార పదార్థాలతో కూడిన అన్నం అందించామని, ప్రతి నెలా వైద్య తనిఖీల కోసం వచ్చిన గర్భిణులకు ఇలా అన్నదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఎంఈఓ సందర్శన



విద్యార్థులతో సంభాషిస్తున్న ఎంఈఓ దుర్గారావు

వంగర: మండలంలోని మెట్టమగ్గూరు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ దుర్గారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే జగనన్న గోరుముద్ద పథకం మెనూ తప్పనిసరిగా పాటిస్తూ విద్యార్థుల మెరుగైన ఆరోగ్యానికి సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి, వారి విద్యా సామర్థ్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నల్ల జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



ఏవీపురంలో విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలిస్తున్న ఎంఈఓ ప్రసాదరావు

రేగిడి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలని ఎంఈఓ ఎంవీ ప్రసాదరావు సూచించారు. సోమవారం మండలంలోని అంబాడ వెంకటాపురం, పెద్దశిర్లాం గ్రామ పాఠశాలలను సందర్శించిన ఆయన విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని సిబ్బందిని కోరారు. అలాగే జగనన్న గోరుముద్ద పథకం పక్కాగా అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

25 మద్యంసీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యంసీసాలు చూపిస్తున్న పోలీసులు

మెంటాడ: మండలంలోని పోరాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 25 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆంధ్ర ఎస్‌ఐ సిద్ధార్థ సోమవారం తెలిపారు. అక్రమంగా మద్యం తరలించినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలో పేకాట, బెట్టింగ్‌పై కూడా దృష్టిసారిస్తున్నామని, ఎవరైనా దొరికితే అరెస్ట్ చేస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రాజాం: దోలపేటలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికిస్తున్న ఎంపీ చంద్రశేఖర్, ఎమ్మెల్యే జోగులు

బొబ్బిలి, రాజాం నియోజవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లంతా ఇంటింటికీ వెళ్లి, నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. గతంలో టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని, దానికోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, గెలిపించాలని, మరోసారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



బొబ్బిలి: 29వ వార్డులో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి



తెర్లాంలో ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మణరావు, గృహసారథులు, వలంటీర్లు



రామభద్రపురం: కొండకెంగువలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణరావు



బాడంగి: ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న జెడ్పీటీసీ రామారావు



బాడంగి: చినభీమవరంలో ప్రచారంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు



రాజాం: బొమ్మినాయుడువలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



రేగిడి: కోడిశలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ ప్రచారం



వంగర: తలగాంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అతికిస్తున్న వైస్ ఎంపీపీ ఉమామహేశ్వరరావు



రాజాం: బుచ్చింపేటలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపీ చంద్రశేఖర్, ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్



తెర్లాం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



గొల్లపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగికి ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు

- ‘గడప గడపకు మన ప్రభుత్వం’లో ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అన్ని విధాలా న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక పట్టణంలోని గొల్లపల్లి పదో వార్డులో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి, నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క పథకంలోనూ అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి, ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ఆరోపణలు చేస్తున్నాయని అయితే వాటిని జనం నమ్మడం లేదన్నారు. ఏవైనా సమస్యలున్నా, ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలో స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పట్టణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జ్ రేజేటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎంపీ, ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీ చంద్రశేఖర్, ఎమ్మెల్యే జోగులు

- అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

రాజాం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని రాజాం, వంగర, సంతకవిటి, రేగిడి మండలాలకు మంజూరైన ఎంపీ ల్యాడ్స్ నిధులు, వాటితో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కంబాల జోగులు సోమవారం సమీక్షించారు. నియోజకవర్గానికి మొత్తం రూ. 2.22 కోట్ల నిధులు మంజూరు కాగా రాజాం మండలంలో 30 పనులకు సంబంధించి, రూ.125.32 లక్షలు, రేగిడి మండలంలో 26 పనులకు సంబంధించి, రూ.71.59 లక్షలు, సంతకవిటి మండలంలో 21 పనులకు సంబంధించి, రూ.53.83 లక్షలు, వంగర మండలంలో 20 పనులకు సంబంధించి, రూ.56.50 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎంపీ తెలిపారు. ఆయా నిధులతో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజావినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎంపీ కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు, వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జి, రాజాం, వంగర, రేగిడి వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, కరణం సుదర్శనరావు, వావిలపల్లి జగన్‌మోహన్‌రావు, వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, యాలాల వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, ఏఈ రత్నాకర్, పీఆర్‌జేఈ ప్రభాకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజేష్, ఏఈ సంతోష్ కుమార్, ఎలక్ట్రికల్ ఏడీఏ జీవీ రమణ, ఏఈ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిటర్‌తో ఆడిట్ చేయించండి



మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న మధుసూదనరావు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం శక్తి సంఘాల మహిళల ఆర్థిక లావాదేవీలను జిల్లా ఆడిటర్‌తో ఆడిట్ చేయించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎం.మధుసూధనరావు డిమాండ్ చేశారు. ఇదే విషయమై మున్సిపల్ అధికారులను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఓ ఆర్పీ రూ.19 లక్షల మేర అవకతవకలకు పాల్పడిన విషయం తెలిసిందే. అలాగే పట్టణంలోని 24 వార్డుల్లో ఏదో ఒకచోట అవకతవకలు బయటపడుతూనే ఉన్నాయని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీలపై సమగ్రంగా ఆడిట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

13న దివ్యాంగుల ఉపకరణాల మేళా

రాజాం: పట్టణంలోని శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపం వద్ద ఈ నెల 13వ తేదీన దివ్యాంగుల ఉపకరణాల మేళా నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. రాజాం పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకు ఈ మేళా నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులను కోరారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో తొలుత దివ్యాంగులకు వైద్య తనిఖీలు చేసి, అవసరమైన ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

వంగర: మండల ప్రజలకు గ్రామ సచివాలయాల ద్వారా మెరుగైన సేవలందించాలని ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ కార్యదర్శులతో సమావేశమైన ఆయన అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పందన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లోపింటి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన బోర్ల మరమ్మతులు



బోరు బాగు చేస్తున్న మెకానిక్‌లు

రాజాం సిటీ: వేసవిని దృష్టిలో ఉంచుకుని, మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ ఏఈ రత్నాకర్ తెలిపారు. సోమవారం పొనుగుటివలసలో మరమ్మతులకు గురైన బోర్లను యుద్ధ ప్రాతిపదికన బాగుచేయించారు.

మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు

రాజాం: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండలంలోని మహిళా సంఘాల వీఓఏలు, సీసీలు, సీఎఫ్‌లతో వైఎస్సార్ క్రాంతి పథం ఏసీ చిరంజీవి సోమవారం సమావేశమై మహిళా సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సామంతుల అరుణకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో మహిళా సంఘాల సంఖ్య పెరగాల్సి ఉందని, సీసీలు, సీఎఫ్‌ల సహకారంతో అది సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు దధికుమార్, అప్పలనాయుడు, హేమలత పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు



రాజాం: బుచ్చింపేటలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

- ‘గడప గడపకు మన ప్రభుత్వం’లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

రాజాం: రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గడప గడపకూ(ప్రతీ ఇంటికి) సంక్షేమ పథకాలు అందిస్తోందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని బుచ్చింపేటలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన నేతలు నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలు వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలో పలువురు వారి దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే జోగులు మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ఏవీ అమలు చేయలేదని విమర్శించారు. నీరు–చెట్టు పేరుతో రాష్ట్ర ఖజానాను దోచుకున్నారని దుయ్యబట్టారు. నిత్యం సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు టీడీపీ నేతలు చేస్తున్నారని, అయితే టీడీపీని నమ్మి ఓట్లు వేస్తే భవిష్యత్ అంధకారంగా మారుతుందని, ప్రజలు దీనిని గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని, సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్, రూరల్ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, శాసపు వేణుగోపాలనాయుడు, మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేను వేగవంతం చేయండి



సర్వే సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్‌డీసీ సూర్యనారాయణ

బాడంగి: భూముల రీసర్వేను వేగవంతం చేయాలని కోనేరు రంగారావు కమిటీ ప్రత్యేక ఉపకలెక్టర్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌డీఓ పి.శేషశైలజ, ఏడీఏ త్రివిక్రమరావుతో కలిసి రెవెన్యూ, సర్వే సిబ్బందితో సోమవారం సమావేశమైన ఆయన సర్వే జరుగుతున్న తీరుపై ఆరాతీశారు. అనంతరం మండలంలో సర్వే సక్రమంగా జరుగుతుండడంపై సిబ్బందిని అభినందించారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఏడీఏ త్రివిక్రమరావు మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 983 గ్రామాల్లో రీసర్వే పనులు లక్ష్యం కాగా తొలి విడతలో ఇప్పటివరకు 179 గ్రామాల్లో సర్వే పూర్తయిందని, రెండో విడతలో మరో 278 గ్రామాల్లో సర్వే పనులు జరుగుతున్నాయన్నారు. 2023 అక్టోబర్ నాటికి సర్వే పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో డీఐఎస్ నారాయణరావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు గోవింద్, తహసీల్దార్ బాలమురళీకృష్ణ, మండల సర్వేయర్ సాయికుమార్, డీటీ తులసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘మా నమ్మకం నువ్వే జగన్’ కిట్ల పంపిణీ



మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు అందజేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు

సంతకవిటి: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రం సమీపంలో కావలి, జీఎన్‌పురం, వాల్తేరు, తాలాడ, మిర్తివలస, గోవిందపురం, కొండగూడేం, మంతిన పంచాయతీల్లోని సర్పంచ్‌లు, గ్రామ సచివాలయ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ కిట్లను జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు, జేసీఎస్ మండల కన్వీనర్ రాగోలు రమేష్‌నాయుడు సోమవారం పంపిణీ చేశారు. అనంతరం పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంధ్రేటి కేసరి, ఎంపీటీసీ కనకల సన్యాసినాయుడు, సర్పంచ్‌లు పప్పల ఈశ్వరరావు, కెంబూరు వెంకటప్పలనాయుడు, ఎంపీటీసీలు రాజాపు రమణ, మూల కృష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి..‘జగనన్నకు చెబుదాం’..



రామభద్రపురం: స్పందన కార్యక్రమంలో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రమామణి



అధికారులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ



సంతకవిటి: స్పందన కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు

రామభద్రపురం: ప్రజాసమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ రమామణి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి ఈ స్పందన కార్యక్రమంలో అర్జీలు సమర్పించాలన్నారు. సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతీ సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెర్లాం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండలం నుంచి ఏ ఒక్క సమస్యపైనా ప్రజలెవ్వరూ జిల్లా కేంద్రంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండలంలో ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

సంతకవిటి: వేసవి నేపథ్యంలో మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రతీ సోమవారం జరిగే స్పందనలో వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది ప్రతీ పంచాయతీలో తాగునీటి ఇబ్బందుల పరిష్కారానికి మండల పరిషత్ నుంచి నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి తదితరులు పాల్గొన్నారు.

రూ.60 లక్షలతో చెరువు అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న సర్పంచ్ సత్యంనాయుడు

తెర్లాం: మండలంలోని కుసుమూరు ముత్యాలమ్మ చెరువు అభివృద్ధికి రూ.60 లక్షల జైకా నిధులు వెచ్చించనున్నట్లు ఏపీఐఎల్‌ఐపీ ఏపీడీ మురళీకృష్ణ, సర్పంచ్ తెంటు సత్యంనాయుడు తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో ఆయకట్టు రైతులతో సోమవారం సమావేశమైన వారు గ్రామంలోని పంట పొలాలన్నింటికీ సాగునీరు అందించాలన్న సదుద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, జీవనోపాధుల అభివృద్ధి పథకం ఆధ్వర్యంలో చెరువుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామంలోని గురువునాయుడు చెరువు నీటి వినియోగదారుల సంఘం, ఆయకట్టు రైతులతో సూక్ష్మప్రణాళిక తయారీకి చర్యలు తీసుకుంటున్నామని, రైతులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏపీఐఎల్‌ఐపీ టీమ్ లీడర్ రవికుమార్, ఎఫ్‌ఓ ప్రసన్నకుమారి, పంచాయతీ కార్యదర్శి త్రినాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ఎంపీడీఓ ఆరా

రాజాం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సోమవారం సమావేశమైన ఎంపీడీఓ బాసూరి శంకరరావు ప్రజా సమస్యల పరిష్కారంపై ఆరాతీశారు. స్పందన కార్యక్రమం ద్వారా తెలిసిన ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ సాయిరాం, ఏపీఎం దధికుమార్, హౌసింగ్ ఏఈ వేణుగోపాలరావు, పీఆర్ జేఈ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.